ముస్తాబాద్: కదనభేరి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో మహిళతో కలిసి నినాదాలు చేస్తున్న ఎంపీపీ మానస

చందుర్తి: నినాదాలు చేస్తూ కరీంనగర్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

దారులన్నీ కదనభేరికే..

కరీంనగర్ జిల్లాలో కేసీఆర్ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

సిరిసిల్ల రూరల్, మార్చి 12: కరీంనగర్ జిల్లాలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తలపెట్టిన కదనభేరి సభకు జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామగ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తంగళ్లపల్లిలోని 30 గ్రామాల్లోంచి 40 బస్సులు, 50 ఇతర వాహనాల్లో 2,500 మంది జై కేసీఆర్.. జై తెలంగాణ అంటూ నినదిస్తూ వెళ్లారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, చిన్నబోనాల, పెద్దబోనాల, రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, సర్దాపూర్ నుంచి భారీగా తరలివెళ్లారు. వీరిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు పోచవేని సత్య, భూక్యా రెడ్యానాయక్, లింగంపల్లి సత్యనారాయణ, కల్లూరి లత, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, బుర్ర లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు గొల్లపల్లి బాలయ్యగౌడ్, బీఆర్ఎస్ నేత లు పడిగెల రాజు, మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, వొజ్జల అగ్గిరాములు, దడిగెల శ్రావణ్‌రావు, ఎరవెల్లి వెంకటరమణరావు, షేక్ అలీ, దేవయ్య, తిరుపతినాయక్, హమీద్, కోడం సంధ్యారాణి, అనిల్, చిరంజీవి, మహేందర్‌తోపాటు పలువురు నేతలు ఉన్నారు. జన సమీకరణను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి పర్యవేక్షించారు. గ్రామాల్లోంచి తరలివచ్చే జన సమీకరణపై దిశానిర్దేశం, సూచనలు చేశారు.


సిరిసిల్ల టౌన్ : సభకు తరలివెళ్తున్న సిరిసిల్ల బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల టౌన్, మార్చి 12: కరీంనగర్ కదనభేరి బహిరంగ సభకు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం నుంచి నేతలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ బీఆర్ఎస్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. అన్ని వార్డుల నుంచి ప్రత్యేక వాహనాల్లో నాయకులు సభకు తరలివెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

రుద్రంగి, మార్చి 12: కరీంనగర్‌కు మంగళవారం మండలం నుంచి జడ్పీటీసీ గట్ల మీనయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు భారీగా తరలివెళ్లారు. ఇక్కడ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేశ్, చెప్యాల గణేశ్, దుబ్బ రవి, కాదాసు లక్ష్మణ్, సింగారపు గంగారెడ్డి, పాల నర్సయ్య, ఆకుల గంగాధర్, ప్రశాంత్, మోహన్, భూమయ్య పాల్గొన్నారు.

చందుర్తి, మార్చి 12: కదన భేరి సభకు మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచులు సంటి బాబు రావు, దమ్మ ఆనంద్, కొమ్ము రమేశ్, యువజన విభాగం మండలాధ్యక్షుడు భూక్యా గబ్బర్‌సింగ్, నాయకులు ఆదిత్య రెడ్డి, గ్రామాధ్యక్షుడు ఆకుల ఎల్లయ్య, కాపీల శంకర్, లక్ష్మణ్ ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 12: మండలంలోని వివిధ గ్రామాల నుంచి వాహనాల్లో నాయకులు కరీంనగర్ సభకు తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్లు బత్తుల అంజయ్య, అక్కరాజు శ్రీనివాస్, మల్లేశ్‌యాదవ్, ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి, బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్ యాదవ్, సంతోష్ రావు, రమేశ్‌రెడ్డి, అన్వర్, నల్ల నర్సయ్య, గూడూరి భరత్, రేణుక, నాయకులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, మార్చి 12: మండలంలోని అన్ని గ్రామాల నుంచి సభకు భారీగా తరలివెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కొండ రమేశ్‌గౌడ్, అందె సుభాష్, పిల్లి కిషన్, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, మామిండ్ల తిరుపతిబాబు, ఎంపీటీసీలు, కార్యకర్తలున్నారు.

గంభీరావుపేట, మార్చి 12: కరీంనగర్ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. 40 ప్రైవేటు బస్సులు, 30 తుఫాన్ వాహనాల్లో కరీంనగర్‌కు తరలి వెళ్లారు.

వీర్నపల్లి, మార్చి12: వీర్నపల్లిలో సభకు వెళ్లే వాహనాల ర్యాలీని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఇక్కడ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నేతలు సాగర్, శ్రీరాంనాయక్, మల్లేశం, రవి, దేవరాజు, రఫీ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, మార్చి 12 : మండల కేంద్రంతోపాటు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

సిరిసిల్ల రూరల్ : చిన్నబోనాల నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలు, పార్టీ శ్రేణులు

రుద్రంగి : కరీంనగర్ సభకు తరలిన జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట : మండల కేంద్రం నుంచి సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట : కదన భేరి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అభివృద్ధిని కొనసాగించాలి

- జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేటలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 12: అభివృద్ధిలో రాజీ లేకుండా కొనసాగించాలని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి మాట్లాడారు. గతంలో సెప్టెంబర్ 30న బీఆర్ఎస్ ప్రభుత్వం హెల్త్ సబ్‌సెంటర్లకు కిషన్‌దాస్‌పేట, నారాయణపూర్‌కు ఒక్కోదానికి రూ.20 లక్షలు మంజూరు చేసిందని అలాగే రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ గతేడాది ఆగస్టు 2న రూ.కోటి స్టేడియం నిర్మాణానికి మంజూరు చేశారని గుర్తు చేశారు. అంతకంటే ఎక్కువ నిధులు తెచ్చి కొత్తగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని తెలిపారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు పిల్లి కిశన్ తదితరులు ఉన్నారు.

గ్యారెంటీలు తప్పనిసరిగా అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అనుపురంలో పల్లె దవాఖాన నిర్మాణానికి భూమిపూజ

అనుపురంలో లబ్ధిదారుడికి జీరో బిల్లును అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాయకులు

వేములవాడ రూరల్, మార్చి12: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో రూ.20లక్షలతో నిర్మించనున్న పల్లె దవాఖాన భవన నిర్మాణానికి భూమి చేశారు. తర్వాత తేట్టకుంట, చీర్లవంచ గ్రామాల్లో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పిల్లి కనకయ్య, ఎంపీటీసీ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న జడ్పీసీఈవో, ప్రత్యేకాధికారి ఉమారాణి

బోయినపల్లి, మార్చి12: పలు గ్రామాల్లో మంగళవారం పోలింగ్ స్టేషన్లను జడ్పీసీఈవో ఉమారాణి తనిఖీ చేశారు. మండల కేంద్రంతోపాటు స్తంభంపల్లి, గుండన్నపల్లి, బూరుగుపల్లి, మల్కాపూర్, అనంతపల్లి, కోరెం, తడగొండ, దేశాయిపల్లి. రత్నంపేట, రామన్నపేట, జగ్గారావుపల్లి, వరదవెల్లి, కోదురుపాక, నీలోజిపల్లి, నర్సింగాపూర్, విలసాగర్ గ్రామాల్లో పోలింగ్‌స్టేషన్లను తనిఖీ చేశారు. తర్వాత పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆమె వెంట ఎంపీడీవో జయశీల ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 12: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను మంగళవారం ఆర్డీవో రమేశ్, తహసీల్దార్ సురేశ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న సీఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

సిరిసిల్ల రూరల్, మార్చి 12: తంగళ్లపల్లిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు ఫొటోగ్రఫీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో కళాశాలకు చెందిన పూజ మొదటి బహుమతి, ఎస్ ప్రవళిక రెండో బహుమతి సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపల్ రజనీ, అధ్యాపకులు అభినందించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోనరావుపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ కార్మికులు

కోనరావుపేట, మార్చి 12: మధ్యాహ్న భోజన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు రాక కార్మికులు అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇక్కడ ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తెలంగాణ చౌక్, మార్చి 12: రాబోయే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరుకు తీసుకురావాలని డీఈవో రమేశ్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరై, మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆదిశగా అడుగులు వేయాలని సూచించారు. ఇక్కడ హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు పురుషోత్తం, శంకర్‌గౌడ్, పాతూరి మహేందర్‌రెడ్డి, దేవత ప్రభాకర్, లింగమూర్తి, వెంకటస్వామి ఉన్నారు.

ఘనంగా రేణుకా జమదగ్ని కల్యాణం

ఎల్లారెడ్డిపేట, మార్చి 12: నారాయణపూర్‌లో రేణుకా-జమదగ్ని కల్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. బైండ్ల పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఊరంతా సందడి నెలకొన్నది. భక్తులు అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, KOLAGANTI RAVI R/o. 1-23/1, Aggimalla, Gollapalli, Jagityal, TS. I have changed my name as KOLAGANI RAVI S/o. KOLAGANI NARSAIAH.
NT-319486

★I, JADARKONDA ILAIAH (also known as) AYLAIAH S/o. KOMURAIAH R/o. 7-2, Desharajpalli, Ramadugu, Karimnagar, TS. Changed my name as JATHARAGONDA ILAIAH S/o. JATHARAGONDA KOMURAIAH (also known as) KOMARAIAH
NT-319486

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నింబంధనలు పాటించని ఒకరికి జరిమానా

రుద్రంగి, మార్చి 12: మండల కేంద్రానికి చెందిన గొల్లెం నర్సింగ్ బైండోవర్ నింబంధనలు పాటించకపోవడంతో తహసీల్దార్ శ్రీలత రూ.30వేల జరిమానా విధించారని ఎస్ఐ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచి ప్రవర్తన గురించి గొల్లెం నర్సింగ్‌ను రుద్రంగి పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కానీ బైండోవర్ నిబంధనలను పాటించకుండా ఒక నేరంలో పాల్గొన్నారన్నారు. దీంతో నర్సింగ్‌కు తహసీల్దార్ శ్రీలత రూ.30 వేలు జరిమానా విధించారని ఎస్ఐ తెలిపారు.

కోర్టుకు గైర్హాజరైన ఐదుగురికి రిమాండ్

సిరిసిల్ల రూరల్, మార్చి 12: పలు కేసుల్లో కోర్టుకు గైర్హాజరావుతున్న ఐదుగురిని రిమాండ్‌కు తరలించినట్లు తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. పలు కేసుల్లో నిందితులు, కోర్టుకు వాయిదా ప్రకారం రావడం లేదని సిరిసిల్ల మెజిస్ట్రేట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఈనేపథ్యంలో ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. వీరిలో తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీకి చెందిన పల్లవి, ఏసురాజు రాజేశ్వరి, సిరిసిల్లకు చెందిన కాసర్ల సాయికుమార్, రహీంఖాన్‌పేటకు చెందిన గుడిసె దేవయ్య, చింతలఠాణాకు చెందిన మెడకొక్కుల రోహిత్ ఉన్నారు. కోర్టు వాయిదా ప్రకారం హాజరు కావాలని సూచించారు.

మగ్గం శిక్షణ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, మార్చి 12: మండల కేంద్రంలోని లయన్స్‌క్లబ్ కార్యాలయంలో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు మగ్గం శిక్షణను మంగళవారం ప్రారంభించారు. నాబార్డ్ సహకారంతో ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఇక్కడ క్లబ్ సభ్యులు పయ్యావుల రామచంద్రం, నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, ట్రెయినీలు రేఖ ఉన్నారు.

సేవా దృక్పథం అభినందనీయం

ముస్తాబాద్, మార్చి 12: మండలంలోని పోతుగల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ అవర్‌లో 'గోరుముద్ద' ద్వారా పూర్వ విద్యార్థులు చేయూతనివ్వడం అభినందనీయమని హెచ్ఎం రాధాకిషన్‌రావు పేర్కొన్నారు. 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కావటి మహిపాల్, మామిండ్ల రాజును మంగళవారం శాలువాతో సత్కరించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్‌రావు, మాజీ వార్డుసభ్యుడు జంగ రాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొందరికే 'జీరో బిల్లులు'

- మళ్లీ దరఖాస్తు కోసం మున్సిపల్ వద్ద గంటలపాటు నిరీక్షణ
- ఆందోళనలో విద్యుత్ వినియోగదారులు

వేములవాడ మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద జీరో బిల్ నమోదు కోసం వేచి ఉన్న ప్రజలు

వేములవాడ పట్టణంలో 18వేల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, గృహజ్యోతి పథకానికి 4,100 కనెక్షన్లను ప్రభుత్వం ఇప్పటికే ఎంపిక చేసింది. 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారందరికీ మార్చి నెల నుంచే జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించినా.. చాలామందికి పాత పద్ధతిలోనే బిల్లు వస్తున్నది. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత పత్రాలతో మళ్లీ నమోదు చేసుకోవడానికి మున్సిపల్ కార్యాలయానికి క్యూ కట్టారు. రెండు రోజుల్లోనే దాదాపు 300మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం ఒకే కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. - వేములవాడ, మార్చి 12

అన్ని వివరాలు ఇచ్చినా బిల్లు వచ్చింది..

ప్రజాపాలన దరఖాస్తు చేసుకొనే సమయంలో వివరాలన్నీ నమోదు చేసిన. మార్చిలో 216రూపాయల కరెంట్ బిల్లు వచ్చింది. మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన. తీరా ఇక్కడి వస్తే ఒకే కంప్యూటర్ ఉన్నది. అందులో వివరాలు నమోదు చేసేందుకు గంటలతరబడి సమయం పడుతున్నది.

- వేముల శ్రీనివాస్, మార్కండేయనగర్ (వేములవాడ)

- సల్లంగ చూడు పోచమ్మ తల్లీ

ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్దిలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. ఇంటికో భోనంతో పోచమ్మ ఆలయానికి బైండ్లవారి విన్యాసాలు, డప్పుచప్పుళ్ల మధ్య వెళ్లి నైవేద్యం సమర్పించారు. గ్రామంలో పాడి పంటలు బాగా పండి, పిల్లాపాపలను సల్లంగ చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.
-ముస్తాబాద్, మార్చి 13

నేడు పోచమ్మ, మైసమ్మ విగ్రహాల ప్రతిష్ఠ

సిరిసిల్ల టౌన్, మార్చి 12: సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం పోచమ్మ, మైసమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.15 గంటలకు పూజ్యశ్రీ రాధానంద సరస్వతీస్వామి, పూజ్యశ్రీ ముక్తానందా స్వామి(బోయినపల్లి) చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట, మార్చి 12: అక్కపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ పృథ్వీ తెలిపారు. అక్కపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కోరుట్లపేట, గొల్లపల్లి, బొప్పాపూర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

డీఎస్సీ ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, మార్చి 12 : జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థుల నుంచి డీఎస్సీ ఎస్జీటీ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జే వెంకట స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ (www.tsbcstudycircle.cgg.gov.in) ద్వారా ఈనెల 14 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 26వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభిస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణ 75 రోజులు ఉంటుందని, నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. వివరాలకు 08723-223004, 93818 8874 6 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మహిళల రక్షణకు 'షీటీం'లు

తెలంగాణ చౌక్, మార్చి 12: మహిళలు, చిన్నపిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నదని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం గత నెల రోజుల్లో షీటీం బృందానికి వచ్చిన కేసుల వివరాలను ప్రకటన ద్వారా తెలిపారు. పోలీస్ శాఖ మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీంలను ఏర్పాటు చేసి రకరకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు, యువతులు సోషల్ మీడియా వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుల్లో 3 ఎఫ్ఐర్‌లు, ఒకటి పెట్టి కేసు నమోదైనట్లు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నంబర్ 81726-56425/డయల్ 100కి కాల్ చేసి నేరుగా సంప్రదించాలని సూచించారు.